# 26

# ఉగ్రత

## రోమీయులకు 5:6-11

*"కాబట్టి ఆయన రక్తమువలన ఇప్పుడు నీతిమంతులముగా తీర్చబడి, మరింత నిశ్చయముగా ఆయనద్వారా ఉగ్రతనుండి రక్షింపబడుదుము" (రోమీయులకు 5:9).*

దేవుడు ఎలాగుండవలెనో ఆయనకు చెప్పడమే ఒక పెద్ద పాపము. క్రొత్త తర్జుమాలు దేవుడు కోపమును కలిగి ఉండలేదని ఇప్పుడు చెప్పుచున్నవి. "దేవుడు క్షోభం మాత్రమే కలిగియున్నాడు" అని కొందరు చెప్పుదురు. అలాగు కాదు! పాపము మీద దేవుని హృదయం విరిగిపోయింది, ఖచ్చితంగా, అది నిజమగును, ఆయన ఉగ్రతను కూడా కలిగియున్నాడు. ఇది హెబ్రీయులకు 10:26-31 మరియు 12:28, 29లలో వ్యక్తపరచబడినది, మరియు అది బైబిలు గ్రంథము అంతటిలో ప్రదర్శించబడి యున్నది.

ఒక పరిశుద్ధ దేవుడే ఒక ఉగ్రత కలిగిన దేవుడు. "ఉగ్రత" అను పదము 189 సార్లు లేఖనములలో కనబడుతుంది. "కృప" అనే పదము కంటే "ఉగ్రత" అనే పదము బైబిలులో ఎక్కువ సార్లు ఉపయోగించబడినది, ప్రజలు నేడు వాక్యము యొద్ద భయంతో దాగుకొంటున్నారు, కాని ఉగ్రత లేకుండా కృప యొక్క అవసరము లేదు. తీర్పును తగ్గించుకొనుటకు పాపమును తగ్గించుకోవాలి. దేవుడు ఉగ్రతను, భయంకర ఉగ్రత, గొప్ప ఉగ్రత, మరియు ఒక ఉగ్రత దినమును కలిగియున్నాడు. ప్రేమ ఉగ్రతను కోరును, కాని ఉగ్రతను ప్రేమ శాంతపరచును. ఉగ్రత మరియు ప్రేమ కలిసివెళ్ళును. ఇవి రెండు వేరుపరచబడవు. ప్రేమ ఉగ్రతను అదుపులో ఉంచునుకాని దానిని నాశనము చేయలేదు. దేవుడు వాగ్దానములను చేశాడు. కొన్ని అనుకూలమైనవి; మరికొన్ని అనుకూలము కానివి. దేవుడు *రెండిటిని* ఉంచును!

ఆధునికమైన వ్యాఖ్యానాలు కూడా యేసు కోప స్థితిని కలిగియుండలేదని, గనుక క్రైస్తవ్యము కోపమునంతటిని ఖండించునని సమర్థిస్తున్నవి. సువార్త సందేశములను చదవండి. యేసు ఒక నీతియుక్తమైన కోపమును కలిగియున్నాడు! యేసు దేవాలయమును శద్ధిచేసినప్పుడు, ఆయన నవ్వుచూ మరియు సంతోషదాయకమైన భక్తి పాటలను పాడలేదు. దేవుడు ఒక నీతియుక్తమైన ఆగ్రహమును కలిగియున్నాడు. ఆదామును మరియు హవ్వలను, నోవాహులను, సొదొమ మరియు గొమొఱ్ఱాలను, బబులోనును, మరియు అననీయ మరియు సప్పీరాలను అడగండి![1] రోమా పత్రిక కృపను గూర్చినది, అయితే అది దేవుని ఉగ్రతను గూర్చి కూడా ఎక్కువగా చెప్పుచున్నది

("ఉగ్రత" అను పదము రోమా పత్రికలో 12 సార్లు కనబడుచన్నది). పౌలు, కృప కొరకు దైవావేశపూరితుడు, తన పత్రికలలో "ఉగ్రత" అను పదమును ఇరవై ఒక్క సార్లు ఉపయోగించాడు. పాప దోషమునకు దేవుని యొక్క న్యాయ తీర్పుకు సంబంధించిన "ఉగ్రత" అను పదము ఇతర పదములకంటే తరచుగా ఉపయోగించబడినది.

## ఎందుకు?

ఉగ్రత ఎందుకు? *పాపము!* ఉగ్రత కఠినమైనది, న్యాయమైన కోపము. దేవుడు కోపముగలవాడా? నిజమైన ప్రశ్న ఏమంటే "ఎందుకు దేవుడు ఆయన కంటే *ఎక్కువ* కోపముగలవాడు కాదు?" ఎందుకు దేవుడు మనతో ఉన్నాడు. ఆయన స్థలములో నీవున్నట్లైతే, నీవు చేసెదవా? ఎందుకు మనము ఇంకా జీవించియున్నాము? దేవుడు అసహ్యించుకొనునది పాపమును (కీర్తనలు 119:104). మనము పాపము చేసిన ప్రతిసారి, దేవుడు అసహ్యించుకొనుదానిని మనము చేస్తున్నాము. పాపము దేవునికి వ్యతిరేకమైన శత్రువు, ఒక తిరుగుబాటు, దేవునికి వ్యతిరేకమైన శత్రువు, ఒక తిరుగుబాటు, దేవునిని అవమానపరచు ఒక పని. మానవునికి దేవుడు ఒక అపురూపమైన విశ్వాన్ని యిచ్చాడు. అయితే మానవుడు దానిని తిరస్కరించాడు. అపవాది దేవునిని అబద్ధికుడని పిలిచాడు (ఆదికాండము 3:3–5), మరియు హవ్వ అపవాదిని నమ్మినది. దేవుడు ఏమి అసహ్యించుకొనునో, పాపములో మనము ఉన్నప్పుడు దానిని మన జీవితములోనికి తెచ్చుకొంటున్నాము.

మానవునితో, కోపము ఒక తీవ్రమైన బాధ; దేవునితో అది ఒక సూత్రము. పాపము మానవునికి ఏమి చేయునో కొంతవరకు మనము ఎరుగుదుము; అయితే అది దేవునికి ఏమి చేసెనో మనకు ఆచూకీ లేదు. ఈ విశ్వమునందు దేవుడు "ప్రధానంగా బాధింపబడినవాడు." యేసు పాపమును సిలువకు మేకులతో కొట్టాడు. కఠినమైన, న్యాయమైన కోపమునకు దేవునికి కారణముంది! దేవుడు యేసు సిలువ వేయబడుటకు అప్పగించినట్లైతే ఈ అసహ్యమైన పాపుల కొరకు దేవుడు ఏమి చేయగలడో ఊహించుము! ప్రేమించు దానిని ఎవరైనా మరియు ఏదైనా భయపెట్టినా లేదా నాశనము చేసినాగాని వారిమీద మానవుడు కోపము కలిగియుండును. దేవుడు న్యాయమందు, తీర్పునందు, ఉగ్రతయందు, పరిశుద్ధతయందు, దయయందు మరియు మంచితనమునందు మనకంటే గొప్పగా అనంతమైనవాడు. మనము ఎంత ఎక్కువ పాపములో యుందుమో, అంత తక్కువగా దానిని గూర్చి తెలుసుకొందుము. పాపము దేవునికి విరోధమైనది (కీర్తనలు 51:4) మరియు, ఒక విధముగా, దేవునికి మాత్రమే వ్యతిరేకము.

ఎలాగైనా, "ఉగ్రత" అన్నది దేవుని యొక్క చివరి మాట కాదు. "క్షమాపణ," అన్నది ఆ చివరిది. క్షమింపరాని పాపము క్షమించుటకు తిరస్కరించబడును, చివరిగా మనము మారుమనస్సు పొందలేని ఒక దశకు చేరుదుము.

# మారుమనస్సు

ఆగ్రహించుటకు దేవుడు "నిధానించువాడు" (సామెతలు 14:29; నెహెమ్యా 9:17; యాకోబు 1:19). ఎలాగైనా, ప్రతి పశ్చాత్తాపము లేని పాపి మరియు ప్రతి పాపము శిక్షింపబడును. పాపులు చేయగలిగినదంతా మారుమనస్సు పొందుటయే. పాపము ఒక తీవ్రమైనది. మారుమనస్సు కూడా ఒక తీవ్రమైనదిగా ఉండవలెను. దోషం ఆలోచించవలసిన విషయం. పాపము చేయడము ద్వారా మానవుడు దేవునిని బయటికి విసరివేస్తున్నాడు. మారుమనస్సు పొందుట చేత, మానవుడు తనను తాను బయటికి విసరివేస్తున్నాడు. పాపులు తమ పాపమునుండి మరియు స్వార్థమునుండి ఖచ్చితముగా విడుదల పొందవలయును. కావున, సువార్త సందేశము మొదట మన పాపపు స్థితిని తెలుపును మరియు తరువాత మన యొక్క రక్షణను గూర్చి చెప్పును. లోబడుటకు మారుమనస్సు అనేది ఒక కష్టమైన ఆజ్ఞ, కాని మనము ఖచ్చితముగా దానికి విధేయులు కావాలి.

బైబిలులోని బోధకులందరు ఒకే అంశమును తరుచుగా చర్చించారు: "మారుమనస్సు." బాప్తిస్మమిచ్చు యోహాను "మారుమనస్సు లేదా ..." అను ఒక పాఠమును గూర్చి సంక్షిప్త వివరణము ఇచ్చాడు. యేసు తన పరిచర్యను, "మారుమనస్సు పొంది మరియు సువార్తయందు విశ్వాసముంచుడి" అని చెప్పుచు ప్రారంభించాడు (మార్కు 1:15బి). మారుమనస్సు లేకుండా క్షమాపణ అసాధ్యము. లోపము కలిగి సంఘములు మారుమనస్సు పొందాలని యోహాను చెప్పాడు (ప్రకటన 2; 3). రక్షింటుకు ఆయనకు అవకాశమిస్తునంతవరకు దేవుడు కూడా పాపులను రక్షించలేడు. మారుమనస్సు గురించి ప్రపంచం మిథ్యాజ్ఞానం కలిగియుంది. మతపరమైన గుంపులు సత్యము, జ్ఞానము, మారుమనస్సు లేదా విధేయత లేకుండానే రక్షణను కలిగించునట్లు ప్రయత్నిస్తున్నాయి. పాపులు దేవుని ఉగ్రత క్రింద ఉన్నారు. తక్కువ కోరికలు మరియు ఆజ్ఞలు లేని క్రైస్తవ్యము కావాలని ప్రపంచము కోరుచున్నది. ప్రేమను నిబంధనలు లేని క్షమాపణతో సమానంగా పరిగణించకూడదు.

ఎవరు మారుమనస్సు పొందాలి? "మారుమనస్సు" (గ్రీకులో: *metanoia*) అనునది ఒక రెండవ మనస్సు, ఒక క్రొత్త మనస్సు, లేదా ఒక మారిన మనస్సు. ప్రవర్తన మార్పుకు ముందు నమ్మకాలు మారాలి. మారిన జీవితాలు మారుమనస్సు యొక్క ఫలితాలు (మత్తయి 3:8).

కృప కొరకు విశ్వాసము యొక్క ప్రత్యుత్తరమే మారుమనస్సు (2 కొరింథీయులకు 7:9, 10; రోమీయులకు 2:4). తప్పిపోయిన కుమారుడు ఒక కూలివాడుగా ఉండుటకు తన యింటిని వెతుకుతూ తిరిగి వచ్చాడు. తండ్రి యొక్క ప్రేమ అతని హృదయమును మరియు జీవితమును మార్చివేసింది (లూకా 15:17-24). దేవుడు పాపమును ద్వేషించునట్టు పాపులు ద్వేషించాలి. క్రైస్తవులు విశ్వాసముతోను మరియు మారుమనస్సుతోను జీవించవలయును.

*సిలువే ...*
*తప్ప మరొక మార్గం లేదు!*

---

సూచన

[1]ఆయన న్యాయమైన ఉగ్రతలో, ఆదాము మరియు హవ్వలు ఏదెను తోటలో పాపము చేసినప్పుడు దేవుడు వారిని బయటకు గెంటివేసినాడు (ఆదికాండము 3:1-24). పాప ప్రపంచమును దేవుడు జలప్రళయమును పంపి నాశనము చేసినప్పుడు నోవాహు మరియు అతని కుటుంబంవారు మాత్రమే రక్షింపబడినారు (ఆదికాండము 6:11-7:23). దుఃఖకరమైన వారి పాపములవలన, దేవుడు దుష్టమైన సొదొమ మరియు గొమొఱ్ఱాలను కూడా అలాగే నాశనము చేసాడు (ఆదికాండము 18:20-19:25). మరియు విగ్రహారాధికులైన బబులోను రాజ్యమును కూడా నాశనం చేసెను (చూడు యెషయా 21:9). దేవుని యొద్ద అబద్ధమాడినందుకు క్రొత్త నిబంధనలో, అననీయ మరియు సప్పీరాలు కూడా మొత్తబడగా చనిపోయారు (అపొస్తలుల కార్యములు 5:1-10).